రైతుబీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

రైతుబీమాచెక్కు అం దజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 29: ఎర్రవల్లి మండలంలోని రాజశ్రీగార్లపాడుకు చెందిన హరిజన్ చందు ఇటీవల మృతి చెందాడు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల రైతుబీమా చెక్కును ఎమ్మెల్యే విజయుడు గురువారం చందు భార్య భారతమ్మకు అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్‌రెడ్డి, భాస్కర్ , గ్రామస్తులు ఉన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవం

విగ్రహప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

మదనాపురం, ఫిబ్రవరి 29 : మండలంలోని కొన్నూరు తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మూడురోజులుగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. చివరి రోజు గురువారం గోపాలకృష్ణ, పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, రామలింగేశ్వర, నవగ్రహా, సంతాన నాగులు, బొడ్రాయి విగ్రహాలు ప్రతిష్ఠించారు. దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తిభావన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివకేశవరెడ్డి జయంతి దంపతులు, జెడ్పీటీసీ కృష్ణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, నాయకులు అచ్యుతారెడ్డి, పాండునాయక్, రాజునాయక్, గాంధీనాయక్, లక్ష్మణ్‌రావు, చాంద్‌పాషా, బాలకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

అయిజ, ఫిబ్రవరి 29: పట్టణానికి సమీపంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర శివరామాలయంలో గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. నాలుగో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 11గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల గోవింద నామస్మరణలు, భాజా భజంత్రీల మధ్య గోవిందమాంబ మెడలో వీరబ్రహ్మేంద్రస్వామి మాంగళ్యధారణ చేశారు. ఉదయం సుప్రభాత సేవ, స్వస్తిరాయణం, ఉత్సవమూర్తులకు అభిషేకం, పూర్ణాహుతి నిర్వహించిన పండితులు కల్యాణం జరిపించారు. సాయంత్రం గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవమూర్తులను కాళికాదేవీ ఆలయం వరకు ఊరేగించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

విలేకరులస మావేశంలో మాట్లాడుతున్నము న్సిపల్‌చైర్ పర్సన్‌సుకే శిని

కొత్తకోట, ఫిబ్రవరి 29 : దేవరకద్ర నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్‌ను ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని అన్నారు. గురువారం ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదేండ్లుగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వెనుకబడిన దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించారని ఆమె గుర్తు చేశారు. ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే తాము ఆలను గెలిపించుకొని ఎమ్మెల్సీ నిధుల ద్వారా మరింత అభివృద్ధి చేసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని ఉహించని రీతిలో అభివృద్ధి చేసిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆలకు టికెట్ ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు ఖాజామైనుద్దీన్, తిరుపతయ్య, పద్మాఅయ్యన్న, రాములుయాదవ్, సంధ్యారవీందర్‌రెడ్డి, నాగన్నసాగర్, కోఆప్షన్ సభ్యులు వసీంఖాన్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- వనపర్తి జిల్లాలో 196మంది విద్యార్థుల గైర్హాజరు
- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 29 : జిల్లావ్యాప్తంగా ఇంటర్ సెకండియర్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా 25 కేంద్రాల్లో 6,030 మంది విద్యార్థులకు గానూ 5,834మంది హాజరు కాగా 196మంది గైర్హాజరయ్యారు. జనరల్ విభాగంలో 5,006 మందికి గానూ 4,869 హాజరు కాగా 137మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,024 మందికి గానూ 965 మంది హాజరు కాగా 59మంది గైర్హాజరైనట్లు ఇంటర్ జిల్లా విద్యాధికారి తెలిపారు. కాగా జిల్లా కేంద్రంలోని సీవీ రామన్, త్రివేణి జూనియర్ కళాశాల సెంటర్‌ను ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పరీక్షల నిర్వాహకులు ఉన్నారు.

వనపర్తి జిల్లాకేంద్రంలో పరీక్షా కేంద్రాన్నిప రిశీలిస్తున్న ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి

జోగుళాంబ గద్వాల జిల్లాలో 117మంది గైర్హాజరు

గద్వాలటౌన్, ఫిబ్రవరి 29 : ఇంటర్ సెకండియర్ వార్షిక పరీక్షలు గురువారం ప్రారంభమాయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 3,655 మంది విద్యార్థులు గానూ 3,537 మంది పరీక్షలకు హాజరయ్యారు. ప్రభుత్వ విద్యార్థులతో పాటు ప్రైవేట్ విద్యార్థులు117మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. అలాగే ఇంటర్ జిల్లా విద్యాధికారి హృదయరాజు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

వనపర్తిలో రూల్ నెంబర్ చెక్‌చేస్తున్న విద్యార్థి

గద్వాలలో పరీక్షా కేంద్రానికి వస్తున్న విద్యార్థినులు

గద్వాలలో విద్యార్థులను చెక్ చేస్తున్న సిబ్బంది

గద్వాలలో సక్సెస్ సింబల్ చూపిస్తున్న విద్యార్థినులు

పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా నోడల్ అధికారి హృదయరాజు

అయిజ, ఫిబ్రవరి 29: ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా నోడల్ అధికారి హృదయరాజు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలను పరిశీలించారు. పరీక్షలను పక్కాగా నిర్వహించాలని సీఎస్‌లను ఆదేశించారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు విద్యార్థులను అనుమతించరాదని సూచించారు. విద్యార్థులు సకాలంలోనే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులను కోరారు. గురువారం జరిగిన రెండో సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ పరీక్షలకు 720మంది విద్యార్థులు హాజరుకాగా, 22 మంది గైర్హాజరైనట్లు సీఎస్‌లు తెలిపారు.

గద్వాలలోప రీక్షలనుప రిశీలిస్తున్న జిల్లా నోడల్‌అధి కారి

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

కొత్తకోట, ఫిబ్రవరి 29 : విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలంటే ఇంటర్మీడియట్ అత్యంత కీలకమని, విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని మండల ప్రత్యేకాధికారి యుగంధర్‌రెడ్డి అన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని గురువారం తనిఖీ చేసి భోజనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పరీక్షలు ప్రారంభమైనందున ఇంటర్ విద్యార్థులకు సమయానికి భోజనం అందించి పరీక్షా కేంద్రానికి చేరేలా చూడాలని వసతి గృహ సంక్షేమాధికారికి సూచించారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కురుమూర్తి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

ఉండవెల్లి, ఫిబ్రవరి 29: వేసవి సమీపిస్తున్నందున్న గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ బీసమ్మ అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మూడునెలల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలోని కృష్ణానది నుంచి మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి అందించడం జరుగుతుందని ఏతా హర్షద్ ప్రజాప్రతినిధులకు వివరించారు. వర్షాకాలంలో వర్షాలు సంమృద్ధిగా కురువకపోవడం, పైనుంచి వచ్చే వరద రాకపోవడంతో నదిలో నీటిమట్టం రోజురోజుకు తగ్గుతున్నదని, ప్రస్తుతం నదిలో 4.27టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉందన్నారు. ఏప్రిల్ వరకు మాత్రమే తాగునీటి సరఫరా అయ్యే అవకాశం ఉందని వివరించారు. ప్రత్యామ్నాయంగా బోరు మోటర్లు, చేతిపంపుల మరమ్మతుపై దృష్టిపెట్టడం జరుగుతుందన్నారు. ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా తాగునీటి సమస్యపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సలీమ్‌ద్దీన్, ఎంపీడీవో జబ్బార్, వైస్ ఎంపీపీ దేవన్న, అధికారులు, పీఏస్‌లు పాల్గొన్నారు.

నీటిసమస్యలు తలెత్తొద్దు

పాన్‌గల్, ఫిబ్రవరి 29 : గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈవో యాదయ్య అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీటిని ప్రజలకు సకాలంలో అందించాలని కోరారు. జాబ్‌కార్డు కలిగి ఉండి దరఖాస్తు చేసుకున్న కూలీకి పని కల్పించాలని, వననర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటిపన్నులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో కోటేశ్వర్, ఎంపీవో రఘురాములు, ఏపీవో పాల్గొన్నారు.

డిగ్రీ ప్రిన్సిపాల్‌కు అభినందనలు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 29: జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేఖను అధ్యాపకులు శాలువా, పూలబొకేలతో సన్మానించారు. ఓయూలో ప్రొఫెసర్ కమాలకర్ పర్యవేక్షణలో బాటనీ విభాగంలో పీహెచ్‌డీని పొందాడు. పీహెచ్‌డీ అవార్డు పొందడంతో బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు. సరళసాగర్ రిజర్వాయర్‌లో నీటి నాణ్యత, శైవలాల వైవిధ్యత అనే అంశంపై పరిశోధనలను పూర్తిచేశారని చెప్పారు. గద్వాల జిల్లాకు చెందిన డాక్టర్ సురేశ్ ఈ ప్రాంతంలోనే పరిశోధనలు చేసి అవార్డు పొందడం గర్వకారణమన్నారు. అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటప్రసాద్, సమన్వయకర్త దామోదర్‌రెడ్డి ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 29: జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో గురువారం రాత్రి పోలీసులు పేకాటస్థావరంపై దాడిచేసి 9మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై జయన్న తెలిపారు. పట్టణంలో శుభకార్యానికి హాజరై చల్లా శేఖర్‌రెడ్డి ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి 9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.27,700 , నాలుగు బైక్‌లు, 9 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు. అరెస్టయిన వారిలో శేఖర్‌రెడ్డి, వరప్రసాద్, మన్నెం, విజయ్, శ్రీనివాసులు, రాములు, రఘు, అయోధ్యరాములు ఉన్నారు. వీరిలో ఏఆర్ కానిస్టేబుల్ ఉండడం గమనార్హం.

‘పది’పరీ క్షలుపక డ్బందీగాని ర్వహించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 29 : జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించే బాధ్యత సూపరింటెండెంట్లదేనని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో పదో తరగతి పరీక్షల నిర్వహణపై గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎంఈవోలతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు ఎలాంటి అలసత్వం వహించకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 35పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వాటిలో 6,906 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించడం, వాటిని పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లడం, తిరిగి సమాధానపత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్‌లే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థికి హాల్ టికెట్ జారీ చేసేలా బాధ్యతలు తీసుకోవాలని ఎంఈవోలను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, ఏసీజీ గణేశ్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎంఈవోలు పాల్గొన్నారు.

విద్యాశాఖాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నకలె క్టర్

క్రైం రేటునుత గ్గించాలి

- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 29: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులను ఛేదించాలని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లాలోని కోదండాపూర్ సీఐ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను గురువారం ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని ఫైళ్లు, రికార్డ్స్ పరిశీలించారు. ఎన్‌బీడబ్ల్యూఎస్ ఎక్జిక్యూటివ్ గురించి, ఎలక్షన్‌లోఎక్సైజ్, ఎంసీసీ వాయిలెన్స్ కేసుల గురించి, ప్రాపర్టీ కేసులు, పెండింగ్ యూఐ, అరెస్ట్ పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించారు. అనంతరం సీసీ కెమెరాలు ఏ విధంగా పనిచేస్తున్నాయన్నారు. పెట్రోలింగ్ డ్యూటీ ఏ విధంగా నిర్వహిస్తున్నారో 5ఎస్ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులు త్వరగా ఛేదించాలన్నారు. అదేవిధంగా సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని, డయల్ 100కు కాల్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఇసుక, మొరంమట్టి అక్రమ రవాణా జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, పీఎస్ ఆవరణలో అధికసంఖ్యలో మొక్కలు నాటాలని సూచించారు. కేసు అయిన వెంటనే ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ సత్యనారాయణ, అలంపూర్ సీఐ రవిబాబు, గద్వాల సీఐ టాటా బాబు, ఎస్సైలు స్వాతి, వెంకటేశ్, శ్రీనివాస్, నాగరాజు, సీసీ లోహిత్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఐ కార్యాలయంలో మాట్లాడుతున్నఎస్పీరి తిరాజ్

వనపర్తి కళాకారులకు అవార్డుల పంట

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 29 : వనపర్తి జిల్లా కళాకారులు, సాహి తీమూర్తులకు అవార్డుల పంట పండింది. జిల్లా కేంద్రానికి చెందిన ముద్రకర్త హేమంత్ దేశిఖన్ తన కవిత్వంతో నాట్య సాంప్రదాయాలు కూచిపూడి, భరత నాట్యం, కతక్ తదితర నృత్యాలపై కవిత్వ సంకలనం చేశారు. అదేవిధంగా డబ్బింగ్ ఆర్టిస్ట్ వినోద్‌కుమార్‌కు డబ్బింగ్ విభాగంలో ప్రతిభ కనబర్చడంతో ఇద్దరికి కె.విశ్వనాథ పురస్కారం, స్వర్ణ, నంది అవార్డులను హైకోర్టు జస్టిస్ రాధారాణి, అమెరికా ప్రతినిధి శరన్‌లోవెన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రదానం చేశారు. ఈ అవార్డులను హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ ధ్యాన సభలో అందుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం రమాకాంత్, రమాదేవి, గాయకులు సాయి ప్రణవ్ తదితరులు ఉన్నారు.

అవార్డులుఅం దుకుంటున్నకళా కారులు

‘నలుగురికి జైలు శిక్ష, జరిమానా’

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 29 : దౌర్జన్యంగా ఇతరుల పొలంలోకి వెళ్లి యాజమానిని చంపుతామని బెదిరించిన కేసులో నలుగురికి జైలుశిక్షతోపాటు జరిమానా విధించి నట్లు గురువారం జిల్లా కోర్టులో జడ్జి ఉదయ్ నాయక్ వెల్లడించారు. వివరాల ప్రకారం ..గట్టు మండల కేంద్రానికి చెందిన నాగరాజు పొలంలో 2016 జూన్ 16న జరిగిన ఘర్షణపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాగరాజు ఫిర్యాదు మేరకు..అప్పటి ఎస్సై రాంబాబు కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ కోర్టులో సమర్పించారు. గురువారం ఇరువర్గాల వాదన అనంతరం నిందితులు కృష్ణ, చిన్నముకన్న, పెద్ద ముకన్న, గుండన్నకు రెండునెలల జైలుశిక్షతోపాటు రూ.500 జరిమానా, అలాగే సెక్షన్ 506 కింద కృష్ణ, పెద్ద ముకన్న, గుండన్న అదనంగా రెండేండ్ల జైలుశిక్షతోపాటు రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన పీపీ రెచల్ సంజన జాషువా, ఎస్సైలు రాంబాబు, విజయ్‌కుమార్, కోర్టు కానిస్టేబుల్ స్వామిరాజ్ తదితరులను ఎస్పీ రితిరాజ్ అభినందించారు.

వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలి

ఆత్మకూరు, ఫిబ్రవరి 29 : మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు కోరారు. గురువారం పట్టణంలోని షాపులను పరిశీలించిన ఆయన ప్రతిఒక్కరూ లైసెన్స్‌లు పొందాలని సూచించారు. గతంలో తీసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న రెండు బేకరీలను సీజ్ చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా సీజ్ చేయడాన్ని షాప్ యజమాని గాడి లక్ష్మీనారాయణ తప్పుపట్టారు. ఇప్పటికే పలు మార్లు చెప్పినా పట్టించుకోని పరిస్థితిలోనే సీజ్ చేశామని కమిషనర్ నాగరాజు స్పష్టంచేశారు. ఇదిలా ఉండగా సమాచారం లేకుండా వ్యాపారస్తులను భయాందోళనలకు గురి చేస్తున్నారని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గాడి లక్ష్మీనారాయణ సోషల్‌మీడియా ద్వారా ఆరోపించారు.

పట్టణంలోని బేకరీని సీజ్ చేస్తున్నకమి షనర్‌నా గరాజు

వైభవంగా అంజన్న రథోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

రథం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

ధరూరు, ఫిబ్రవరి 29 : మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామీణ సంస్కృతులకు పునరుజ్జీవనం వచ్చిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్వాల్‌పాడులో గురువారం నిర్వహించిన తెలుగోనిపల్లి ఆంజనేస్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ వీరన్నగౌడ్‌తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథానికి కొబ్బరికాయ కొట్టి ఉత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, వేణుగోపాల్, మధు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

గద్వాల, ఫిబ్రవరి 29: నిర్దేశించిన కాల పరిమితి గడువులోగా ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అన్ని మండలాల తాసీల్దార్లతో ధరణి పెండింగ్ కేసులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బదలాయించిన తాసీల్దార్లు, ఆర్డీవోలకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సమస్యాత్మక ధరణి కేసులు మాత్రమే కలెక్టర్ పరిశీలిస్తారన్నారు. మార్చి 9వ తేదీలోగా తాసీల్దార్ లాగిన్‌లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అందుకు అవసరమయ్యే టీంలను ఏర్పాటు చేసుకుని పనులను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు, ఏవో భద్రప్ప, అన్ని మండలాల తాసీల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

మల్దకల్, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. రెండో రోజు గురువారం ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని డీఈసీ కన్వీనర్ హృదయరాజు, బృందం సభ్యురాలు సృజన తనిఖీ నిర్వహించినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నర్సింహులు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ సత్యనారాయణ తెలిపారు. పరీక్షలో భాగంగా సెకండియర్ తెలుగు, హిందీ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 61మంది విద్యార్థులకు 59 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

ఒకేసారి నాలుగు ఉద్యోగాలు

దీప

మానవపాడు, ఫిబ్రవరి 29 : భర్త ప్రోత్సాహం, తల్లితండ్రుల సహకారంతో జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రానికి చెందిన దీప ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించింది. దేవసేనారెడ్డి, హేమలతల కూతురు దీపకు రెండేండ్ల కిందట పవన్‌కుమార్‌రెడ్డితో వివాహం చేశారు. వివాహమైనా చదువుపై మక్కువ ఉండడంతో భర్త, తల్లిదండ్రుల సహకారంతో పోటీ పరీక్షలను రాసింది. ఇటీవల వెలువడిన ఫలితాల్లో గురుకుల జూనియర్ లెక్చరర్, పీజీటీ, ఏకలవ్య మోడల్ స్కూల్ టీచర్, గురుకుల డిగ్రీ లెక్చరర్‌గా ఒకేసారి నాలుగు కొలువులను సాధించింది.

వ్యవసాయ కుటుంబం నుంచి..

రామకృష్ణ

గద్వాల, ఫిబ్రవరి 29 : గద్వాల మండలం వీరాపురానికి చెందిన గొల్ల పెద్దబీచుపల్లి, మహేశ్వరమ్మ దంపతుల కుమారుడు రామకృష్ణ ఒకే సారి మూడు ప్రభుత్వ కొలువులు సాధించాడు. వ్యవసాయ కుటుంబం అయినప్పటికీ పట్టుదలతో చదివి ప్రభుత్వం ప్రకటించిన గురుకుల ఉద్యోగాల ఫలితాల్లో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్ సాధించాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభోత్సవంపైఊరే గినతి క్కవీరేశ్వరసా వమి

అయిజ, ఫిబ్రవరి 29: పట్టణంలోని తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి తిక్కవీరేశ్వరుడు ప్రభోత్సవంపై ఊరేగాడు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శాంతి హోమం నిర్వహించిన అనంతరం ప్రభోత్సవంపై ఆశీనులై తిక్కవీరేశ్వరస్వామి భక్తులను కటాక్షించారు. నందికోల సేవ, భాజా భజంత్రీలు, పటాకుల మోతల మధ్య తిక్కవీరేశ్వరస్వామి ప్రభోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిక్కవీరేశ్వరస్వామి ఆలయం నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు ప్రభోత్సవాన్ని భక్తుల శివ నామస్మరణల మధ్య నిర్వహించారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజల అనంతరం తిరిగి ఆలయం వరకు ప్రభోత్సవాన్ని తీసుకొచ్చారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, యూత్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభో